# ప్రజలకు పాలన.. మరింత చేరువ

**-60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్‌ల నియామకం**
**-ఉత్తర్వులు జారీ చేసిన జిహెచ్ఎంసి కమిషనర్**
**-పలు ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ల ఆకస్మిక తనిఖీ**
**-పారిశుధ్యం, అభివృద్ధి పనుల పరిశీలన**



**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ నగర పాలనలో ప్రభుత్వం కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇప్పటికే జోన్లకు జోనల్ కమిషనర్లను నియమించిన ప్రభుత్వం. తాజాగా 60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్లను నియమిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు కీలక అడుగు వేసింది. శనివారం డిప్యూటీ కమిషనర్‌లుగా అధికారులు బాధ్యతలు చేపట్టారు. ఈ పరిణామాలతో పౌర సేవలు సులభంగా, వేగంగా అందే అవకాశం ఏర్పడటమే కాకుండా, అభివృద్ధి మరింత వేగిరం కానుంది. జీహెచ్ఎంసీ పరిధి విస్తరణ.. దేశంలోనే అతిపెద్ద కార్పొరేషన్‌గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోకి 20 పురపాలికలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు కలిపి మొత్తం 27 పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్‌బీలు) విలీనం చేయడంతో హైదరాబాద్ పుర పాలనలో ప్రభుత్వం ఒక నూతన దశకు శ్రీకారం చుట్టింది. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా 1.34 కోట్లకు పైగా ఉండటంతో, విస్తీర్ణం, జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా జీహెచ్ఎంసీ అవతరించింది.

**జోనల్ కమిషనర్‌ల క్షేత్రస్థాయి పర్యటన..**

శనివారం జోనల్ కమిషనర్‌లు ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు జరుగుతున్న పనులను పరిశీలించారు. చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ దోమలగూడలో పర్యటించి నూతనంగా నిర్మిస్తున్న సర్కిల్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఉప్పల్ జోన ల్ కమిషనర్ రాధిక గుప్తా ఉప్పల్ కూడలి నుండి వరంగల్ రహదారి మార్గంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, డిప్యూటీ కమిషనర్‌లు పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

| డిప్యూటీ కమిషనర్ పేరు | జిహెచ్ఎంసి సర్కిల్ | -సర్కిల్ నెంబర్ |
|---|---|---|
| 1. డి.జగన్ | -గోల్కొండ | -32 |
| 2. జి.రాజు | - ఉప్పల్ | -9 |
| 3. బి.వంశీకృష్ణ | -హయత్‌నగర్ | -14 |
| 4. కె.మల్లికార్జున్‌రావు | -ఎల్.బినగర్ | -13 |
| 5. బి.శ్రీనివాస్ | -సరూర్‌నగర్ | -12 |
| 6. ఎం.కె.ఐ అలీ | -మలక్‌పేట్ | -27 |
| 7. మంగతాయారు | -సంతోష్‌నగర్ | -25 |
| 8. వి.సురేందర్ | -చంద్రాయణగుట్ట | -23 |
| 9. ఎల్.సరిత | -చార్మినార్ | -28 |
| 10. సి.అరుణ్‌కుమారి చరణ్ | -ఫలక్‌నూమా | -22 |
| 11. బి.సురేందర్‌రెడ్డి | -రాజేంద్రనగర్ | -19 |
| 12. టి.దశరథ్ | -మెహదీపట్నం | -33 |
| 13. అహ్మద్ సఫీహుల్లా | -కార్వాన్ | -31 |
| 14. జి.ఉమా ప్రకాశ్ | -గోషామహల్ | -30 |
| 15. పి.రామాంజనేయులురెడ్డి | -ముషీరాబాద్ | -41 |
| 16. ఏ మారుతీ దివాకర్ | -అంబర్‌పేట్ | -42 |
| 17. బి.శ్రీనివాస్ | -ఖైరతాబాద్ | -35 |
| 18. వి.ప్రశాంతి | -శేరిలింగంపల్లి | -49 |
| 19. డి.శశిరేఖ | - మియాపూర్ | -48 |
| 20. ఎ.సురేష్ | -పఠాన్‌చెర్వు | -46 |
| 21. సేవా ఇస్లావత్ | -మూసాపేట్ | -53 |
| 22. బి.గంగాధర్ | -కూకట్‌పల్లి | -52 |
| 23. వి.నర్సింహ్మా | -జీడిమెట్ల | -55 |
| 24. ఎల్.పి.మల్లయ్య | -గాజురామారాం | -57 |
| 25. జకియా సుల్తానా | -మల్కాజ్‌గిరి | -5 |
| 26. జి.ఆంజనేయులు | - మెట్టుగూడ | -44 |
| 27. డాకునాయక్ | - బోయిన్‌పల్లి | -3 |
| 28. వి.సమ్మయ్య | -అత్తాపూర్ | -20 |
| 29. జి.రజినికాంత్‌రెడ్డి | - (జాయింట్ కమిషనర్ రెవెన్యూ) | |
| 30. వి.శ్రీనివాస్‌రెడ్డి | -కవాడిగూడ | -40 |
| 31. ఎన్.బాలకృష్ణ | -మాదాపూర్ | -50 |
| 32. బి.సుమన్‌రావు | -శంషాబాద్ | -18 |
| 33. బి.వెంకట్‌రాం | -జల్‌పల్లి | -17 |
| 34. ఎ.శైలజా | -బోడుప్పల్ | -10 |
| 35. టి.కృష్ణమోహన్‌రెడ్డి | -నార్సింగి | -45 |
| 36. వి.వెంకటేశ్వర నాయక్ | -దుండిగల్ | -59 |
| 37. ఎండి షబ్బీర్ అలీ | -నిజాంపేట్ | -58 |
| 38. ఎస్.కృష్ణారెడ్డి | -కొంపల్లి | -56 |
| 39. ఎస్.రవీందర్‌రెడ్డి | - నాగోల్ | -11 |
| 40. ఎ.వాణి | -ఘట్‌కేసర్ | -6 |
| 41. ఎ.నాగమణి | - జంగమెట్ | -24 |
| 42. టిఎస్ఎన్‌వి త్రిలేశ్వర్‌రావు | -బడంగ్‌పేట్ | -16 |
| 43. ఎస్.నిత్యానంద్ | -నాచారం | -8 |
| 44. బి.సత్యనారాయణరెడ్డి | -ఆదిబట్ల | -15 |
| 45. ఎన్.వసంత | -కీసర | -1 |
| 46. ఎస్.బాస్కర్‌రెడ్డి | -మూసారంబాగ్ | -29 |
| 47. ఎంఎస్ఆర్ జ్యోతి | -తార్నాక | -43 |
| 48. శరత్‌చంద్ర | -బహదూర్‌పురా | -21 |
| 49. ఎస్.శంకర్ | -జూబ్లీహిల్స్ | -36 |
| 50. ఎన్.సుదామ్స్ | -మేడ్చల్ | -60 |
| 51. బి.గోపాల్‌రావు | -మౌలాలి | -4 |
| 52. చాముండేశ్వరి | -అల్వీన్ కాలనీ | -51 |
| 53. కె.శ్రీహరి | - కాప్రా | -7 |
| 54. ఎ.సుజాత | -అమీర్‌పేట్ | -39 |
| 55. ఎస్.వాణిశ్రీ | -బోరబండ | -37 |
| 56. ప్రదీప్‌కుమార్ | -అమీన్‌పూర్ | -47 |
| 57. డి.లావణ్య | -చింతల్ | -54 |
| 58. ఎం.శోభాశంకర్ | -మాసబ్‌ట్యాంక్ | -34 |
| 59. డి.శంకర్‌సింగ్ | -యూసఫ్‌గూడ | -38 |
| 60. తిప్పర్తి యాదయ్య | -అల్వాల్ | -2 |
| 61. డి.సుబాష్‌రావు | -యాకుత్‌పురా | -26 |

# హైదరాబాద్ వార్త



## హైదరాబాద్‌కు కలిసివచ్చిన 2025

**-ఏడాదిలో అన్ని వేడుకలు ప్రశాంతం**
**-నేరాలు తగ్గుదల...నేరగాళ్లకు పెరిగిన శిక్షలు**
**-రౌడీలు, నేరగాళ్లు తోకజాడిస్తే తాట తీస్తామంటూ కొత్వాల్ హెచ్చరిక**



**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు 2025 ఏడాది బాగా కలిసి వచ్చింది. మామూలుగా ప్రతీ ఏడాది జంట నగరాలలో నేరాల శాతం ఎంతో కొంత పెరగడం జరుగుతుండగా ఈ సంవత్సరం అనూహ్యంగా 15 శాతం తగ్గడం పోలీసులకు ఊపిరి పీల్చుకునేలా చేసింది. ఈ ఏడాది అన్ని పండగలు, వేడుకలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా సాగడం పోలీసులకు బాగా కలిసివచ్చిన అంశం. కొత్త కొత్వాల్ స జ్జన్నార్ రాగానే తనదైన శైలిలో రౌడీలకు నేరగాళ్లకు వార్నింగ్ ఇవ్వడంతో పాటు అర్ధరాత్రి వేళ ఇళ్లకు వెళ్లి మరీ కుటుంబ సభ్యులను మందలించడ ం మంచి ఫలితాలను ఇచ్చింది. రౌడీల ఇళ్లకు అర్ధరాత్రి వేళ పోలీసు కమిషనర్ స్థాయి అధికారి వెళ్లడం నగర పోలీసు చరిత్రలో ఇదే తొలిసారిగా చె ప్పాలి. పోలీసు పరిభాషలో నేరాలలో దొంగతనాలు, దోపిడీలకు కీలకస్థానం వుండగా ఇవి ఈ ఏడాది జంట నగరాలలో తగ్గడం గమనార్హం. దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలు హడలెత్తిస్తుండగా జంట నగరాలలో ఇవి ఎనిమిది శాతం తగ్గాయి. కరుడుగట్టిన అనేక మంది సైబర్ నేరగాళ్లతో పాటు వీరికి మ్యూల్ ఖాతలు సమకూర్చిన మరికొందరు నేరస్తులను సిటీ పోలీసులు ఈ ఏడాది పట్టుకున్నారు. అయితే సైబర్ నేరాలలో అనేక మంది భారీ గా డబ్బులు పోగొట్టుకోవడం గమనార్హం. దీనిపై సిటీ కొత్వాల్ సజ్జన్నార్ శనివారం జరిగిన వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేనిదానికి ఎవరూ ఆశపడవద్దని, ఇది సరైంది కాదని అన్నారు. ట్రేడింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌ల విషయంలో అందరు జాగ్రత్తగా వుండాలని ఆయన కో రారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నమ్మవద్దని, స్టాక్ ఎక్స్ఛేంజిలో నమోదైన కంపెనీల ప్రకటనలను నమ్మాలని ఆయన కోరారు. డిజిటల్ అరెస్టుతో పాటు మరికొన్ని రకాల మోసాలు ఆందోళనకరంగా వున్నాయని ఆయన తెలిపారు. ఇక డ్రగ్స్ కేసులో ఈ ఏడాది సిటీ పోలీసులు మంచి ఫలితాలను సాధించారు. 6.45 కోట్ల రూపాయల విలువచేసే మాదకద్రవ్యాలను సిటీ పోలీసులు ఈ ఏడాది పట్టుకోగా పదుల సంఖ్యలో డ్రగ్స్ స్మ గ్లర్లను అరెస్టు చేశారు. ఇక నేరగాళ్లకు శిక్షల శాతం ఈ ఏడాది అనూహ్యంగా 67గా వుంది. ఇది సిటీ పోలీసు విభాగం చరిత్రలో అత్యధికం కావడ ం గమనార్హం. ఇక అత్యాచారం కేసులు కూడా ఈ ఏడాది తగ్గాయి. రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గాయి. టెక్నాలజిని వాడి నేరాల నియంత్రణకు సి టీ పోలీసులు చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇవ్వసాగింది. రాబోయే రోజుల్లో డ్రోన్లను వాడి శాంతి భద్రతలను పర్యవేక్షిస్తామని సిటీ కొత్వాల్ స జ్జన్నార్ తెలిపారు. ఇంతకు ముందు శ్రీరామ జయంతితో పాటు మరికొన్ని సందర్భాలలోనే పరిమిత ప్రాంతాలలో డ్రోన్లను వినియోగించేవారు. రాబోయే రోజుల్లో గణేష్ ఉత్సవాలతో పాటు అన్ని కీలక వేడుకల్లో వీటిని వినియోగించేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది. హైదరాబాద్ నగర పో లీసు విభాగం దేశంలోని అత్యుత్తమ పోలీసు కమిషనరేట్లలో అగ్రభాగంలో వుండడంతో భవిష్యత్తులో ప్రపంచ నగరాలతో పోటీపడేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయంలో కచ్చితంగా ముందుంటామని కమిషనర్ సజ్జన్నార్ తెలిపారు. డయల్ 100కు మంచి స్పందన వుందని ఆయన తెలిపారు. మొత్తం మీద నగరంలో అన్ని రకాల నేరాలు 15 శాతం తగ్గగా బిఎన్ఎస్ సెక్షన్లకు సంబంధించి 14 శాతం తగ్గాయి. భౌతికదాడుల కేసులు 16 శాతం తగ్గగా తీవ్రమైన దాడుల కేసులు నాలుగు శాతం తగ్గాయి. చిన్నాచితక తగాదాలు 17 శాతం తగ్గగా అన్ని రకాల చోరీలు 28 శాతం తగ్గాయి. దోపిడీల వంటి కేసులు 31 శాతం తగ్గగా చిన్నపాటి దొంగతనాలు 28 శాతం తగ్గాయి. అయితే మహిళలపై దాడులకు సంబంధించిన కేసులు ఆరు శాతం పెరగగా బాలలపై జరిగే హింస 27 శాతం పెరిగింది. ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు 27 శాతం తగ్గగా సైబర్ నేరాలు ఎనిమిది శాత ం తగ్గింది. ఇక ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్య 2679 వుండగా గత ఏడాది 3058 వుంది. మృతుల సంఖ్య 2024లో 301 వుండగా ఈ ఏడాది 294గా వుంది. క్షతగాత్రుల సంఖ్య 2024లో 3393గా వుండ గా ఈ ఏడాది 2950గా వుంది. రోడ్డు ప్రమా దాలలో పాదచారులు మరణం 2024లో 118గా వుండగా ఈ ఏడాది 105గా వుంది. డ్రంకన్ డ్రైవ్ కేసులు ఈ ఏడాది మందుబాబులను వణికించింది.

## గిన్నిస్ రికార్డు కూచిపూడి నాట్య ప్రదర్శన



ఆకట్టుకున్న కళాకారుల న ృత్య ప్రదర్శన

**గచ్చిబౌలి, డిసెంబరు 27 ప్రభాతవార్త**

భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే కూచిపూడి నాట్య ప్రదర్శనలో మరో గిన్నిస్ రికార్డును స ృష్టించారు. ఒకే వేదిక మీద వేలకొద్ది కళాకారులు కూచిపూడి నాట్యాని న్ని ప్రదర్శించి గిన్నిస్ రికార్డును తిరగరాశారు. గతంలో గచ్చిబౌలి వేదికగా కూచిపూడి కళావైభవం కార్యక్రమం ద్వారా 2023లో స ృష్టించిన గిన్నిస్ రికార్డును అదే వేదిక మీద బ్రేక్ చేశారు. గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో శనివారం నిర్వహించిన కూచిపూడి కళావైభవం-2 కన్నుల పండుగగా కొనసాగింది. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 5వేల మంది కూచిపూడి కళాకారులు పాల్గొని ఒకేసారి నాట్య ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శన ప్రపంచంలోనే ఒకే వేదిక మీద అత్యంత ఎక్కువ మంది కూచిపూడి కళాకారులు ప్రదర్శించిన నాట్యంగా గిన్నిస్ రికార్డులకు ఎక్కింది. గతంలో 2023వ సంవత్సరంలో ఇదే వేదికగా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 4218మంది చిన్నారి కళాకారులతో నాట్య ప్రదర్శన నిర్వహించి గిన్నిస్ రికార్డును నెలకొల్పారు. ప్రస్తుత ప్రదర్శన దాదాపు 5వేల మంది కళాకారులతో నిర్వహించి తమ రికార్డును తామే తిరగరాశారు. నాట్య గురువు పశుమర్తి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో వేలమంది కళాకారులు 20నిమిషాల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు ప్రతినిధి స్వప్నిల్ రికార్డు ప్రతిని భారత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో అంతరించిపోతున్న సాంప్రదాయ న ృత్యాన్ని విశ్వవ్యాప్తం చేసే విధంగా కళాకారులు ప్రదర్శించిన నాట్యం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స ఆథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమించిన పాన్ షాప్ తొలగింపు

**చిక్కడపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



రోడ్డుకు అడ్డంగా ఉన్న డబ్బాను తొలగిస్తున్న దృశ్యం

రోడ్డు కబ్జా చేసి అక్రమంగా కొనసాగిస్తున్న పాన్ షాప్‌ను ను చిక్కడపల్లి పోలీసులు శనివారం తొలగించారు. ఆదర్శ్ వెల్ఫేర్ అసోసియేషన్(బృందావన్ కాలనీ, పద్మకాలనీ పేజ్3, ఇందిరా కాలనీ, అచ్చయ్యనగర్ ) వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ఆక్రమించి కొనసాగిస్తున్న పాన్ షాప్ వల్ల తీవ్ర ఇబ్బదులకు గురవుతున్నామనీ, తొలగించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్, చిక్కడపల్లి సిఐ రాజు నాయక్, ట్రాఫిక్ సిఐ ఏడుకొండలకు ఇటీవలే వినతి పత్రాలని ఇచ్చారు. కాగా పోలీసులు శనివారం రోడ్డును ఆక్రమించిన పాన్ షాప్‌ను తొలగించారు. దీంతో అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పి.సత్తయ్య గౌడ్, కార్యదర్శి భరత్ భూషన్, ఉపాధ్యక్షుడు బి.వెంకట్ స్వామి గౌడ్ సభ్యులు , రమణారెడ్డి, కిషన్ రావు, గంజి మల్లయ్య తది తరులు మాట్లాడుతూ తాము వినతిపత్రం విధంగానే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ముఠాగోపాలకు, చిక్కడపల్లి పిఎస్ రాజు నాయక్, చిక్కడపల్లి ట్రాఫిక్ పిఎస్ సీఐ ఏడుకొండలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కమనీయం.. శ్రీనివాసుడి కళ్యాణం

**- గోవింద నామస్మరణతో మారుమోగిన ప్రాంగణం**



**జూబ్లీహిల్స్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** యూసుఫ్‌గూడలోలోని పోలీసులైన్ ప్రాంతంలో నిర్వహించిన శ్రీనివాసుడి కళ్యాణ వేడుక కన్నుల పండుగగా సాగింది. భక్తజనసందోహంతో, గోవింద నామస్మరణతో ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది. ఈ మహోత్సవంలో తొలిసారిగా యాభై కోట్ల వత్తులను కలిపి ఒకే వత్తిగా వెలిగించిన హరికోటి మహా దీపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహాదీపం వెలిగించిన ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీజేపీ పార్టీ నాయకురాలు మాధవిలత ఈ వేడుకకు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. సాయంత్రం విష్ణు సహస్రనామాలతో ప్రారంభమైన కార్యక్రమం అలాగే కాంతిమయంగా సాగడమే కాకుండా స్వామివారి కళ్యాణంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అన్నమాచార్య కీర్తనలు, రంగురంగుల తలంబ్రాలు, అరుదైన హారతులు, ఆడపడుచుల కోలాటం ఆటలు భక్తులను ఇక్కడ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఆద్యంతం కన్నుల పండుగగా కొనసాగింది. స్వా మివారి కళ్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక పరవశానికి లోనయ్యా రు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ప్రసాద వితరణను నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, కీర్తి ప్రశాంతి పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రేటర్‌వ్యాప్తంగా 'శానిటేషన్ డ్రైవ్ "

**-ఆసుపత్రులు, స్కూళ్ల ప్రాంగణాల్లో వీధి కుక్కలు ఉండొద్దు**
**-జెడ్‌సి, డిసిలకు కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశం**

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఈ నెల29 (సోమావరం) నుంచి జీహెచ్ఎంసీ వ్యాప్తంగా మరోసారి సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఈమేరకు శనివారం సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి జోనల్‌లలో జోనల్ కమిషనర్‌లు రవి కిరణ్ ,మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు ప్రభావవంతంగా జరిగేలా మానిటరింగ్ చేయాలనీ జెడ్ సి, డిసి లకు సూచించారు. ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ లో దీర్ఘకాలంగా పేరుకుపోయిన వ్యర్థాలు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సికింద్రాబాద్ జోనల్ పరిధిలోనిగాంధీ ఆసుపత్రి, దాని చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రజా భద్రత, పారిశుధ్యం , పాదచారుల మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరిస్థితులను కమిషనర్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో వీధి కుక్కల సమస్యను కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ముఖ్యంగా పునరావాస కేంద్రాలకు తరలించబడిన కుక్కలు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఆసుపత్రి ప్రాంగణంలోకి తిరిగి ప్రవేశిస్తున్నట్లు గుర్తించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించడానికి చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ తో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని కుక్కలను పట్టుకుని అనిమల్ కేర్ సెంటర్‌లకు తరలించాలని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా , కుక్కల బెడద లేకుండా చూడాలని ఆదేశించారు. డిప్యూటీ డైరెక్టర్ స్థాయి వెటర్నరీ అధికారులు తమ పరిధిలోని అన్ని ఆసుపత్రులు, పాఠశాల ప్రదేశాలలో రోజువారీగా వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, వీధి కుక్కలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రులు, పాఠశాలల ప్రదేశాలలోకుక్క కాటు ఘటనలు జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వీధి కుక్కల బెడద పై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో పాదచారుల సౌకర్యాలను కమిషనర్ సమీక్షించారు. ఫుట్ పాత్ లపై పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడం ద్వారా ఫుట్‌పాత్‌లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. మల్కాజ్ గిరి జోనల్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లను కమిషనర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా మానిటర్ చేయాలని అధికారులకు సూచించారు.

## బుక్‌ఫెయిర్‌ను సందర్శించిన బండారు దత్తాత్రేయ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**-రేపటితో ముగియనున్న 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్**



బుక్‌ఫెయిర్‌లో పుస్తకాలను ఆసక్తిగా పరిశీలిస్తున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



బండారు దత్తాత్రేయకు రాజ్యాంగంను అందచేస్తున్న బుక్‌ఫెయిర్ నిర్వాహకులు

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను శనివారం సాయంత్రం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బుక్‌ఫెయర్ గౌరవ సలహాదారు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా బుక్‌ఫెయిర్ అధ్యక్షులు కవి యాకుబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసులు దత్తాత్రేయకు రాజ్యాంగాన్ని బహూకరించారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ పుస్తక పఠనం మనిషికి మానసిక ప్రశాంతతను ఇవ్వటమే కాకుండా గొప్ప మేధావిగా తీర్చిదిద్దుతుందని అన్నారు. తన జీవితంలో నెపోలియన్ ది గ్రేట్ పుస్తకం తనను ఎంతో ప్రభావితం చేసిందని, ఆయన నిఘంటువులో అసాధ్యం అనే పదమే లేదన్న స్ఫూర్తితోనే తాను సమాజ సేవలో నిమగ్నమయ్యానని తెలిపారు. మనం ఎంత చదివితే అంత వినమ్రత పెరుగుతుందని, పేదలను సమానంగా చూసే సామాజిక దృక్పథం పుస్తకాల వల్లే సాధ్యమని స్పష్టం చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పుస్తక ప్రదర్శన విభిన్న అభిప్రాయాలు, భావజాలలకు వేదికగా నిలిచిందని ప్రశంసించారు. ప్రదర్శన ప్రాంగణం, ఇక్కడ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా ఉందని పేర్కొన్నారు. ఒకే ప్రాంగణంలో సావర్కర్, గాంధీ, మార్క్స్ వంటి భిన్న ధృవాలైన ప్రముఖుల రచనలు అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. వివిధ విరుద్ధ భావజాలాలను ప్రజలకు చేరువ చేయటమే పుస్తక ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు బుక్‌స్టాల్స్‌లోని పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించి, అనేక పుస్తకాలు కొనుగోలు చేశారు.

**పుస్తకావిష్కరణలు:** బుక్‌ఫెయిర్‌లోని కొంపెల్లి వెంకట్‌గౌడ్ వేదికపై శుక్రవారం సాయంత్రం లాల లింగమూర్తి రచించిన మళ్లీ పెళ్లి కథలు, అమ్మతోడు అరుణా, వచ్చే జన్మలో ఈ తప్పులు చేయను అనే రెండు సాహితీ పుస్తకాలను సాహితీ వేత్త డాక్టర్ కాల్వ మల్లయ్య పరిచయం చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ కాలం తెస్తున్న మార్పుల ఫలితంగా సమాజంలో విడాకులు పెరిగిపోతున్నాయని, మళ్లీ పెళ్లికై ఆరాటపడుతూ విడాకులకు వెళుతున్నారని, ఈ ధోరణి సమాజానికి మంచిది కాదని రచయిత లాల లింగమూర్తి మళ్లీ పెళ్లి కథలు కథల ద్వారా చెప్పారని అన్నారు. ఈకార్యక్రమంలో గద్వాల సాహితీ సంస్థ ప్రతినిధులు, నిర్వాహకులు నాయుడుగారి జయన్న, మన్నాపూర్ రాముడు, పాల్వాయి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** బాగా చదువుకోవాలని తండ్రి మందలించటంతో మస్థాపానికి గురై పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని బండమైసమ్మ నగర్‌లో నివాసం ఉంటున్న కే.రాకేష్, లత దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు అరవింద్ (15) ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. పదవ తరగతిలో బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని తండ్రి మందలించాడు. ఉదయం తండ్రి ఆఫీసుకు వెళ్లగా, తల్లి బట్టలు ఆరేసేందుకు మేడమీదకు వెళ్లింది. బట్టలు ఆరవేసి, తల్లి లత క్రిందకి వచ్చేసరికి అరవింద్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ ఉన్నాడు. స్థానికుల సాయంతో అరవింద్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## అల్వాల్ డిసిగా తిప్పర్తి యాదయ్య


బాధ్యతలు స్వీకరిస్తున్న యాదయ్య

అల్వాల్, డిసెంబరు 27 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా తిప్పర్తి యాదయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి పట్టణ పౌరులు, రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. అల్వాల్ డిసిగా యాదయ్య రెండవ సారి బాధ్యతలు చేపట్టడం విశేషం. 1999 నుంచి 2001 వరకు ఆయన డిసిగా ఇక్కడ పని చేసిన అనుభవం ఉంది.

## స్ఫూర్తివంతమైన సేవలు అందించిన లక్ష్మీ రామచందర్


పాఠశాలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను అందించిన ప్రెస్‌క్లబ్ మేనేజర్ లక్ష్మీ రాంచందర్‌ను అభినందిస్తున్న సూరారం గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, ఉపసర్పంచ్ మల్లేష్, పాఠశాల హెచ్‌ఎం సాయిరెడ్డి తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త
తాను పుట్టిన నేల, అక్షర జ్ఞానంతో జీవితాన్ని అందించిన చదువుల తల్లి పాఠశాలకు తన వంతు సహకరించాడు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ మేనేజర్ లక్ష్మీ రామచందర్. గ్రామీణ ప్రాంతంలోని ఆ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తనవంతుగా మానవతా దృక్పథంతో ఆసరాగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించాడు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం, సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తన తల్లిదండ్రులు శామమ్మ, నరహరి జ్ఞాపకార్థం ఆ పాఠశాలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించి ప్రారంభించారు. అలాగే పాఠశాలలో చదువుకుంటున్న 152 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌ను కూడా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, ఉపసర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి తదితరులు పాల్గొని లక్ష్మీ రాంచందర్‌ను శాలువతో ఘనంగా సత్కరించి, ఆయన అందిస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. పాఠశాలలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ రామచందర్ మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ నివాసంలో క్రిస్మస్ వేడుక


క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
క్రీస్తుబోధనలు సర్వమానవాళికి అనుసరణీయమని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతియాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి, చందానగర్, పాపిరెడ్డినగర్‌కాలనీలకు చెందిన క్రైస్తవ సోదరులు టి.శ్యామ్‌రాజు, టి.ఫిన్నీ, టి.శేషాంక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ నివాసంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్ క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రైస్తవసోదరులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు సమాజానికి చేసిన బోధనలు, ఆశయాల అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిఉంటాయన్నారు. తోటివారిని ప్రేమించటం, ఉన్నదాంతో పరులకు సాయం చేయటం, అవసరమైన చోట్ల త్యాగాలకు సిద్ధం కావడం వంటివి బైబిల్‌లో చెప్పబడిన అంశాలన్నీ మన కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయన్నారు. మనిషి ప్రతి మాటలో మానవత్వం, ప్రేమ ఉండాలని, ప్రతి పనిలో సాయం చేసే గుణం ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టి.నర్సింలు, హజరత్, సుబ్బు, నర్సింహా, గోపాల్, బన్నీ, కృష్ణ, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ సర్కిల్ పేరుమార్పు ఎందుకో చెప్పాలి : మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి


చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
శేరిలింగంపల్లి నియోకవర్గంలో నిదశాబ్దకాలం ఉన్న చందానగర్ సర్కిల్ పేరు మార్పు ఎందుకో, ఎవరికోసమో చెప్పాలని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ నేత బొబ్బ నవతా రెడ్డి ప్రశ్నించారు. మహానగరం మొత్తం మీద చందానగర్ సర్కి ల్ పేరును మాత్రమే మార్చటాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుబట్టారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లా డుతూ.. గత కొంతకాలంగా చందానగర్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం కొనసాగుతుందని, అకస్మాత్తుగా మియాపూర్ పేరును తెరమీదకు తీసుకువచ్చి సర్కిల్ కార్యాలయం పేరును మార్చటమేమటన్నారు. సర్కిల్ కార్యాలయం చందానగర్‌లో ఉందని, పేరు మాత్రం మియాపూర్ అని పెట్టడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. చందానగర్ సర్కిల్ పేరును యధావిధిగా కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల అండదండలతో పేరు మార్చటాన్ని ఖండిస్తున్నామని, స్థానిక ప్రజాప్రతినిధులకు చందానగర్ సర్కిల్ పేరు తీసివేయటంపై బాధ్యత వహిస్తారా లేదా అంటూ ప్రశ్నించారు. కొంతమంది బినామీల కోసమే పేరు మార్పు చేస్తున్నారని, వారి స్వలాభం కోసం అధికారులు పనిచేయటం దారుణమన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు ఈ విషయమై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

## కార్పొరేటర్‌ను కలిసిన జ్ఞానీజైల్‌సింగ్‌నగర్ కమిటీ


కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌ను సత్కరిస్తున్న జైల్‌సింగ్‌నగర్ కమిటీ సభ్యులు.

జూబ్లీహిల్స్, డిసెంబరు 27, ప్రభాతవార్తః
ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్ పరిధిలోని జ్ఞానీజైల్‌సింగ్ నగర్‌కు చెందిన కమిటీ సభ్యులు కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌ని శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్యాంతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఇన్‌స్పెక్టర్ సైదులు

బేగంపేట డిశంబరు 27,ప్రభాతవార్త
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బేగంపేట ఇన్స్‌పెక్టర్ సైదులు తెలియజేసారు. శనివారం బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలోని రసూల్‌పురా ఇందిరమ్మ కాలనీ లో జాగృత హైదరాబాద్, సురక్షిత హైదరాబాద్ (సైబర్ సింబ) కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ వి.సి.సజ్జనార్, నార్త్ జోన్ డీసీపీ ఎస్.పెరుమాళ్ మార్గనిర్దేశంలో బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని బేగంపేట పోలీసులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ల వాడకం పెరగడంతో సైబర్ నేరగాళ్లు రకరకాల పద్దతులలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలియజేసారు. అవగాహన పెంచుకోవడం వల్ల సైబర్ మోసాల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చన్నారు. తాము బ్యాంకు అధికారులమంటూ కొందరు మోసాలకు పాల్పడుతుంటే మరికొందరు మీకు కేవైసీ అప్‌డేట్ చేయాలని, ఇంకొందరు ఓటీపీలు చెప్పాలని ఇలా ఫోన్లు చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వీరి పట్ల అప్రమత్తంగా లేకుంటే బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుందన్నారు. కంప్యూటర్ లేదా మొబైల్ లోకి వైరస్‌లను పంపి డేటాను లాక్ చేయడం దాన్ని అన్ లాక్ చేయడం



ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన జాగృత హైదరాబాద్.సురక్షిత హైదరాబాద్ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న ఇన్స్‌పెక్టర్ సైదులు.

నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో లింకు లేదా ఏపీకే ఫైలు పంపడం మోసగాళ్లు చేస్తుంటారని ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి యాప్‌లను డౌన్ లోడ్ చేయవద్దని, కొత్త లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఒక వేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయడం, ఎన్‌సీఆర్‌పి పోర్టర్‌లో ఫిర్యాదు నమోదు చేయడం, వెంటనే బ్యాంకుకు సమాచారం ఇచ్చి కార్డులను, అకౌంట్‌ను బ్లాక్ చేయాలన్నారు. అవగాహనా కార్యక్రమంలో ఎస్సై షఫీ, పోలీసు సిబ్బంది, యూనివర్సల్ ఎంటర్ ప్రైజెస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో మెగిలినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు : మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:
ప్రతి వ్యక్తికి క్రమశిక్షణ ఉండాలని అప్పుడే అతను జీవితంలో విజయ శిఖరాలను అధిరోహిస్తారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రపంచంలో చాలామంది క్రమశిక్షణతోనే విజయం సాధించారని పేర్కొన్నారు. ఈమేరకు శనివారం వాసవి భవన్‌లో కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ పొంది ఉపాధి, ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. దీనికి వివేక్ వెంకట స్వామి ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి , ఉద్యోగం అవకాశాలను కె సి పుల్లయ్య ఫౌండేషన్ కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలలు కనాలని ఆ కలల సాధనకు కృషి చేయాలని చెప్పారు. కె సీ పుల్లయ్య ఫౌండేషన్ కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణలో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా కేసీ పుల్లయ్య ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. 2035 నాటికి లక్షా 50 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇప్పిచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది 830 మంది విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వగా,


విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న మంత్రి వివేక్, అనిల్‌కుమార్, ఎనుగు రవీందర్‌రెడ్డి తదితరులు

ఇందులో 710 మందికి సర్టిఫికెట్లు ప్రధాన చేశామన్నారు. ట్రస్టీ , సిఈఓ డాక్టర్ సుధారాణి చల్ల, ఫౌండేషన్ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు , నిరుద్యోగ యువతకు స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్య, ఆరోగ్యం, అనగారిన సామాజిక వర్గాల అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 250 మంది హెచ్ఐవి బాధిత విద్యార్థులను దత్తత తీసుకొని, వారికి పౌష్టిక హారం అందజేస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌరాణిక నాటక ప్రదర్శనల నిర్వహణ యజ్ఞ తుల్యం

### ముగిసిన పద్యనాటకం మహోత్సవాలు

చిక్కడపల్లి డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :
పౌరాణిక నాటక ప్రదర్శనల నిర్వహణ సులువు కాదనీ వేష ధారణ, వాయిద్య సంగీతం వంటి పలు హంగులు ఉండాలని కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ సంస్థ స్థాపకుడు మద్దలి రఘురాం అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదికపై గాన సభఆరాధన కల్చరల్ అసోసియేషన్ నిర్వహణ లో గత మూడు రోజులుగా జరిగిన పద్య నాటకోత్సవం ముగింపు రోజున పల్లేటి కుల శేఖర్ రచించిన దద్ధీచి పౌరాణిక పద్య నాటకం బాబు రాజు దర్శకత్వం లో ప్రదర్శించారు. సాల్వచారి వృతశూరుడుగా సోమార స్వామి ఇంద్రునిగా ప్రియాంక సురభి అప్సరసగా అవధుల మేర నటించి ప్రశంస పొందారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొన్న కిన్నెర రఘురాం మాట్లాడుతూ లోకం


కళాకారులను సత్కరించిన దృశ్యం

కృష్ణయ్య రాఘవ రెడ్డి కలసి నాలుగు రోజులు పద్య పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయటం విశేషం అని అభినందిం చారు. ఆచార్య అక్కిరాజు సుందర రామ కృష్ణ అధ్యక్షత వహించిన వేదిక పై యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, కవి పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొనగా లోకం కృష్ణయ్య స్వాగతం పలికారు. రాఘవ రాజ్ వందన సమర్పణ చేశారు

## నీటి బిల్లులు తగ్గించాలని జలమండలి జిఎంకు వినతి

నార్సింగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : నార్సింగి సర్కిల్ పరిధిలోని ప్రజలకు నీటి బిల్లులు తగ్గించాలని కోరుతూ జల మండలి జిఎంకు బిజెపి నాయకులు వినతిపత్రంను అందజేశారు. శనివారం మణికొండలోని జల మండలి కార్యాలయంకు వెళ్లి నీటి బిల్లులు, సమస్యలపై జిఎంకు విన్నవించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్రనేత అంజన్ కుమార్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం మిషన్ భగీరథ కింద ఇంటింటికి ఉచితంగా నల్లా కనెక్షన్ ద్వారా తాగునీటిని సరఫరా చేసిందని, దానికి ఇప్పుడు ఏకంగా 20.వేలు, 50.వేల వరకు బిల్లులు పంపి కట్టాలని అధికారులు ప్రజలపై ఒత్తిడి తేవడం అన్యాయమన్నారు. ఒకవేళ బిల్లులు వేయాలనుకుంటే క్యాన్ నెంబర్ జెనరేట్ అయినప్పటి నుంచి బిల్లులు వేస్తే చెల్లించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, అలా కాకుండా తాము సూచించినంత బిల్లులు కట్టాలంటే ప్రజలకు అండగా ఉండి బిజెపి ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. ఈ విషయంపై జిఎం సానుకూలంగా స్పం


నీటి బిల్లులను తగ్గించాలని కోరుతూ జల మండలి జిఎంకు వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

దించి సర్వే చేయించి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రయత్నం చేస్తామని హామీనిచ్చారని వివరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాగేష్, రవికాంత్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, బిక్షపతి యాదవ్, బీరప్ప, బుచ్చిరెడ్డి, శివరాజ్, బ్రహ్మచారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బాష మార్చుకొని హుందాగా వ్యవహరించాలి

### - మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డినగర్, డిసెంబరు 27, ప్రభాతవార్తః
పేద, మధ్య తరగతి ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శనివారం సనత్ నగర్ లోని ఉదయ్‌నగర్ కాలనీ కల్చరల్ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వైద్య సేవలు ఎంతో ఖర్చుతో కూడుకున్న ప్రస్తుత పరిస్థితుల లో ఉచిత వైద్య శిబిరంతో అనేకమందికి మేలు జరుగుతుందన్నారు. శిబిరం నిర్వాహకులు కుసుమ విజయ, ఆమ్‌స్టర్ హాస్పిటల్ సిబ్బంది పెంచల్ రెడ్డి, జునైద్ తదితరులను ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను రాష్ట్ర ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బాష మార్చుకొని హుందాగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో సనత్‌నగర్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, శేఖర్, కొలన్ భూపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, బాలరాజ్, జమీర్, పురుషోత్తం, కాలనీ వాసులు ఉన్నారు.

**మరో కార్యక్రమంలో..**
సనత్ నగర్ నియోజకవర్గంలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జరిగాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మె


పరీక్షలు చేయించుకుంటున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

ల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని మార్కండేయ పద్మశాలి సంఘం కార్యాలయంలో పద్మశాలి సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతా ఐకమత్యంతో ఉండాలని, ఏ సమస్య ఉన్నా తాను ఉన్నాననే విషయాన్ని మరువొద్దని సూచించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వన భోజనాల కార్యక్రమానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు భద్రయ్య, రాజేందర్, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, రాజేష్ గౌడ్, కొలన్ భూపాల్ రెడ్డి, బాలరాజ్, శేఖర్, సీనియర్ సిటీజన్స్ పార్థసారధి, ప్రకాష్ గౌడ్, సహదేవ్ గౌడ్, జమీర్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## జడ్జిల నియామకాల్లో బిసి,ఎస్సి,ఎస్టిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కల్పించాలి

### - రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కే ంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రింద స్థాయి కోర్టులలో రిజర్వేషన్‌లు ఉన్నందున పటిష్టంగా అమలు చేయాలని కోరారు. తెలంగాణ బిసి న్యాయవాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నూతన సంవత్సరం క్యాలెండర్, సంఘం 'లోగో' ఆవిష్కరించిన ఆయన ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో జనాభా ప్రకారం వాటా ఇవ్వడం మౌలిక సూత్రమని, ఆది ధర్మమని, ఇది బిసిలకు ఇచ్చే బిచ్చం కాదన్నారు. న్యాయ వ్యవస్థలో బంధు ప్రీతి కొనసాగుతున్నదని, తండ్రి, కొడుకు, తమ్ముడు, అల్లుళ్ల ఇలా ఒక వర్గం చేతిలోనే న్యాయ వ్యవస్థ కే ంద్రీకృతం అవుతున్నదని, ఇందులో మేరిట్, సమర్థత, అంకితా భావం ఎక్కడున్నదని ఆయన ప్రశ్నించారు. కొలిజయం పద్ధతిని రద్దు చేసి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో జుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి జడ్జిల నియామక విధానాన్ని అమలు చేయాలని కోరారు. కోర్టులపై ఎస్సీ,


క్యాలెండర్, లోగోను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

ఎస్టీ, బిసిల వ్యతిరేక ముద్ర పడకూడదన్నారు. బిసిల 42 శాతం రిజర్వేషన్‌లలో అడ్వకేట్లు ఎంత సమర్థవంతంగా వాదించినప్పటికి జడ్జిలు వ్యతిరేకంగా ఉంటే కేసు కొట్టివేయబడుతుందన్నారు. సమస్య వ్యక్తిగత అడ్వకేట్లులో కాదని, వ్యవస్థలోనే ఉందన్నారు. ప్రతి జూనియర్ అడ్వకేట్‌కు నెలకు 20 వేల రూపాయలు స్టైఫండ్ చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బిసి అడ్వకేట్లలో స్టాండ్ మారాలని, హుందా ఉండాలని, వేషం, భాష, నడక మార్చాలని సూచించారు. న్యాయం కోసం, సమానత్వం కోసం, బహుజను వాటా కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో సంఘం రాష్ట్ర కన్వీనర్ డి.శ్రీధర్, బిసి నాయకులు నీల వెంకటేష్, బోరా సుభాష్, సి.రాజేందర్‌ముదిరాజ్, రాజ్‌కుమార్, వంశీకృష్ణ, జ్యోతి పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా

### - నార్సింగి సర్కిల్ డిసి కృష్ణమోహన్‌రెడ్డి


నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకుంటున్న కృష్ణమోహన్‌రెడ్డి దృశ్యం

నార్సింగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన సేవలు అందించేం దుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మణికొండ సర్కిల్ నూతన కార్యాలయంలో కృష్ణమోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి, కోకాపేట్, గండిపేట్, మణికొండ, నెక్‌నాంపూర్ డివిజన్ల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా మణికొండలోని సర్కిల్ కార్యాలయంకు వచ్చి నన్ను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిషలు కష్టపడుతానని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పతకాలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు అందరూ సహకరిస్తే నార్సింగి సర్కిల్‌ను గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఆదర్శవంతంగా నిలుపుతానని డిసి కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ మేనేజర్ నాగేంద్రబాబు, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, బిల్ కలెక్టర్లు, శానిటరీ విభాగం అధికారులు, పాల్గొన్నారు.

## గోమాత సేవలో తరిస్తున్న నిట్టల గోపాల కృష్ణ ధన్యజీవి


నిట్టల గోపాల కృష్ణ రచించిన టెలివిజన్ చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ వోలేటి పార్వతీశం, చిత్రంలో వకుళాభరణం కృష్ణమోహన్ రావు తదితరులు

చిక్కడపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త :
గోమాత సేవా ట్రస్ట్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో టెలివిజన్ చరిత్ర గ్రంథావిష్కరణ సభ శనివారం త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బిసి కమిషన్ పూర్వ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. గోస్వామి డాక్టర్ నిట్టల గోపాల కృష్ణ 40 వ రచన గా ఈ పుస్తకం వెలుగులోకి రావడం సంతోషంగా ఉందని వోలేటి పార్వతీశం అన్నారు. ఆధ్యాత్మిక, సాంఘిక, గోమాత గురించి రచించిన ఈ గ్రంథం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. అరవై సంవత్సరాల అనుభవంతో గోపాలకృష్ణ అనేక గ్రంథాలు రాయడం గొప్ప విజ్ఞత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా వి .ఎస్ జనార్ధన మూర్తి, షరీఫ్, అశోక్ కుమార్, త్రినాథ రావు, జె.రాధాకృష్ణ పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా లవ కుమార్


చామల లవ కుమార్ కు నియామకపత్రాన్ని అందిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో భరత్ కుమార్, గ్రేటర్ అధ్యక్షుడు రమేష్ కుమార్ యాదవ్ తదితరులు

చిక్కడపల్లి డిసెంబర్ 27, ప్రభాతవార్త : బిసి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన చామల లవ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థకు అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శనివారం లవ కుమార్ కు విద్యానగర్ బీసీ భవన్ లో నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రీతం, రాజేందర్, నీలం వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మార్క రమేష్ కుమార్ యాదవ్ , మహేష్, సురేంద్ర, రాఘవేంద్ర, ప్రతాప్, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫరెవర్ మిస్ యూనివర్స్ తెలంగాణగా హైదరాబాదీ అమృత


ఫరెవర్ మిస్ యూనివర్స్ తెలంగాణ అమృత

నాంపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త : జీ స్టూడియోస్ ఫరెవర్ స్టార్ ఇండియా టీమ్ నిర్వహించిన పోటీల్లో హైదరాబాద్ నగరానికి చెందిన 23 ఏళ్ల అమృత నున్నబోయిన ఫరెవర్ మిస్ యూనివర్స్ తెలంగాణ 2025గా ప్రతిష్టాత్మక కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆధునిక భారతీయ మహిళలకు ప్రతిరూపమైన అమృత... ఆమె వ్యక్తిత్వంలో సౌశీల్యం, సామాజిక స్పృహ కలబోసి ఉన్నాయి. కేవలం అందాల పోటీలకే పరిమితం కాకుండా అమృత శారీరక దృఢత్వంతోపాటు గొప్ప కళాకారిణిగా తన బహుముఖ ప్రజ్ఞను చాటుకుంది. హైదరాబాద్‌లో ఫ్యాషన్ మోడల్‌గా గుర్తింపు పొందిన ఆమె తన వృత్తిద్వారా సమాజంలో మంచి సానుకూల మార్పు తీసుకురావాలని కృషిచేయడం విశేషం. అందం అంటే రూపమేకాదు ఇతరులను సాధికారతవైపు నడిపించడమే అసలు సిసలైన అందమని ఆమె అన్నారు.

## పిజెఆర్ వర్ధంతి వేడుకలకు హాజరుకావాలంటూ సిఎంకు ఆహ్వానం



రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందిస్తున్న విజయారెడ్డి.

జూబ్లీహిల్స్, డిసెంబరు 27, ప్రభాతవార్తః
ఈ నెల 28న ఖైరతాబాద్ కూడలిలో నిర్వహించే మాజీ సీఎల్పీ పీజేఆర్ 18వ వర్ధంతి కార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజయారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించారు. ఆనయతోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు సైతం ఆహావనపత్రికను అందించారు. పలువురు మంత్రులకు, పార్టీ ముఖ్యులకు సైతం హాజరుకావాలని ఆమె కోరారు. పీజేఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సైతం ఈ వేడుకలకు హాజరై పీజేఆర్‌కు నివాళులు అర్పించాలని కోరారు.

## నరేంద్రనగర్ పార్కులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం


అధికారులు, స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్ పరిధిలోని నరేంద్రనగర్ పార్కును శనివారం అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సందర్శించారు. నూతనంగా నిర్మించనున్న ఈ పార్కు నిర్మాణంపై సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి ఆయన పరిశీలించారు. పార్కు అభివృద్ధిపై స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ పార్కులో ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్టు ఏర్పాటు చేయడంతోపాటు ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## చెక్‌మేట్ సంస్థ నిర్వాహకుడు అరెస్ట్

### - మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల పేరుతో భారీ మోసం

జూబ్లీహిల్స్, డిసెంబరు 27, ప్రభాతవార్తః
మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల పేరుతో భారీ మోసానికి పాల్పడిన చెక్‌మేట్ సంస్థ నిర్వాహకుడు హేమ రోహిత్‌ను శనివారం బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. చెక్‌మేట్ పేరుతో చాలా ఏళ్లుగా రోహిత్‌తోపాటు అతని బృందం అమాయకులైన విద్యార్థుల నుంచి మెడికల్ సీట్లు, ఇంజనీరింగ్ సీట్ల పేరుతో భారీగా డబ్బుల వసూళ్లకు పాల్పడి మోసానికి పాల్పడింది. ఇవే కాకుండా ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి కోట్లాది రూపాయలు దండుకున్నారు. ఈ వ్యవహారంలో గతంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో రోహిత్‌పై పలు కేసులు నమోదయ్యాయి. కాగా అతను పరారీలో ఉండటమే కాకుండా పోలీసులు అరెస్ట్ చేయకుండా కోర్టు నుంచి అనుమతి పొందారు. తాజాగా మూడు, నాలుగు నెలల క్రితం చెక్‌మేట్ సంస్థపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లోనూ దాదాపు రూ. 40 లక్షల మోసం కేసు నమోదైంది. ఈ కేసులో పరారీలో ఉన్న రోహిత్‌ను శనివారం బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు తరలివచ్చారు. నిందితుడైన రోహిత్‌పై పీడీ చట్టం నమోదు చేయాలంటూ బాధితులు నరసింహ, కార్తిక్‌రాజు తదితరులు డిమాండ్ చేశా రు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కిడ్నాప్ చేసి బెదిరింపులు..

### - బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు

జూబ్లీహిల్స్, డిసెంబరు 27, ప్రభాతవార్తః
తన కుమారుడిని కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గౌరు మురళీకృష్ణతో పాటు అతని అనుచరులపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడలోని రామయ్యపేటకు చెందిన పసుపులేటి అనంతలక్ష్మి అనే మహిళ భర్త వీరభద్రరావు మూడేళ్ల క్రితం మృతి చెందగా, ప్రస్తుతం ఆమె తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నారు. ఆమె కుమారుడు బ్రహ్మాజీ నాయుడు(32) షేర్ మార్కెట్‌లో అనుభవం ఉండటంతో గౌరు మురళీకృష్ణతోపాటు మరో 13 మంది షేర్ మార్కెట్ ట్రేడింగ్ చేయమని అతన్ని కోరారు. తద్వారా వచ్చిన మొత్తాన్ని వారి ఖాతాలకు బదిలీ చేసినప్పటికీ, ట్రేడింగ్‌లో నష్టాలు వచ్చాయని చెబుతూ మే 5న బంజారాహిల్స్ గౌరు మురళీకృష్ణతో పాటు అతని అనుచరులు అతన్ని అక్రమంగా నిర్బంధించారు. చంపేస్తామంటూ బెదిరింపులకు దిగారు. ఖాళీ స్టాంప్ పేపర్లు, ఖాళీ పేపర్లు, బ్యాంకు చెక్కులపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు. రెండు రోజులపాటు అతడిని నిర్బంధించి అనంతరం మే 7న కాకినాడలో ఉన్న ఆస్తిని బెదిరించి రిజిస్ట్రేషన్ చేయాలని, లేనిపక్షంలో ప్రాణహాని తప్పదని బెదిరించారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన అతను ఆత్మహత్యకు ప్రయత్నించగా తల్లి అనంతలక్ష్మి అడ్డుకొంది. మే 11న బ్రహ్మాజీనాయుడు ఫోన్‌లో వీడియో రికార్డు చేసి ఇళ్లు వదిలి పారిపోయాడు. మే 12న మురళీకృష్ణ, అతని అనుచరులు మళ్లీ వారి ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనల నేపథ్యంలో తన జీవితం, తన కుమారుడి ప్రాణాలకు భద్రత కల్పించి, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రజకుల అభివృద్ధికి అంజయ్య కృషి మరువలేనిది



డాక్టర్ ఎం.అంజయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మందలపు గాంధీ, ఎం.నర్సింహ తదితరులు

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** రజకుల అభివృద్ధికై రజక దోభీ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం. అంజయ్య చేసిన కృషి మరువలేనిదని తెలంగాణ రజకదోభీ అభివృద్ధి సంస్థ రాష్ట్ర వర్కింగ్ ఛైర్మన్ మందలపు గాంధీ, గ్రేటర్ ఛైర్మన్ ఎం.నర్సింహలు కొనియాడారు. శనివారం డాక్టర్ ఎం.అంజయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రజక కాలనీ సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న అంజయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అంజయ్య తన జీవితాంతం శ్రమించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధనకై మనమంతా కృషి చేసి, రజకుల రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజకదోభీ అభివృద్ధి సంస్థ నాయకులు కే.హరనాథ్, గణేష్, ఏ.సాయి సత్యనారాయణ, సి.హెచ్.శ్రీనివాస్, రాములు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం



కొలువుదీరిన నూతన కమిటీ

**కూకట్‌పల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్ సాగర్, కోశాధికారిగా ఇ. అరవింద్ నియమితులయ్యారు. గౌరవ సలహాదారులుగా సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకట స్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్ధులు, సాయిరాం, నర్సింహ, చంద్ర సాగర్, సోమేష్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ మహేష్ గౌడ్

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** చారిత్రక చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఎ.మహేష్ గడ్ తెలిపారు. శనివారం ఆలయ దారిలో రూ.12.5లక్షలతో సీసీరోడ్డు, రూ.13.5లక్షలతో నిర్వాహణ, ప్రహరీ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ అత్యంత పురాతనమైన ఆలయ అభివృద్ధి కోసం పాలక మండలి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ అధికారుల, బస్తీవాసుల సహకారంతో చేపట్టాల్సిన పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఎ.శ్రీధర్, పూల్‌బాగ్ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ బి.లెనిన్‌బాబు, కాంగ్రెస్ నేతలు బి.వెంకటేష్ ముదిరాజ్, ఆర్.రాజు ముదిరాజ్, అర్చకులు కంజర్ల ప్రతాపాచార్యులు, సత్యనారాయణ గురుస్వామి, శేఖర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి లక్ష్మీ దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**జీడిమెట్ల, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని గాజులరామారం డివిజన్ వెంకటాద్రి హిల్స్ (హెచ్ ఏ ఎల్ కాలనీ)లోని శ్రీ సత్యనారాయణ స్వామి లక్ష్మీ దేవస్థానం 29వ వార్షికోత్సవంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం చాలా ప్రసిద్ధి చెందినదని, సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సత్యనారాయణ స్వామి దయ వల్ల సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, ఆలయ ధర్మకర్త గణేష్ సింగ్, సురేందర్ సింగ్, రాం నారాయణ, సుబ్బారాయుడు, వెంకట సుబ్బయ్య, యాదగిరి, రాజు పంతులు, ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.



అటల్ బిహారి వాజ్ పేయి 101 సంవత్సరాల జయంతి ఉత్సవాల సందర్భంగా కాచిగూడలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు మరియు పండ్లు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తదితరులు

## ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్



టోర్నమెంట్ ఆడుతున్న క్రీడాకారులు

**నిజాంపేట్, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

వీజేఐఏఎస్‌లో ఉస్మానియా యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్ 2025-26 పంజాబ్ యూనివర్సిటీ, సావిత్రీబాయి పూలే యూనివర్సిటీ, అన్నా యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం ఐఎస్‌టీతో పాటు మరో 12 కళాశాల జట్లను ప్రాతినిధ్యం వహిస్తూ 16 మహిళా జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. శనివారం ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్ 2025- 26ను విజ్ఞాన జ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ సైన్సెస్ (వీజేఐఏఎస్), బకాచుపల్లి, హైదరాబాద్‌లోని కోడె వెంకటాద్రి చౌదరి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ టోర్నమెంట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, న్యూ ఢిల్లీలోని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) సంయుక్తంగా నిర్వహిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టోర్నమెంట్ దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ భారతదేశం యొక్క ఉత్తర, దక్షిణ, పశ్చిమ, తూర్పు జోన్ లను ప్రాతినిధ్యం వహిస్తూ 16 మహిళా జట్లను ఒకచోట చేర్చింది. అన్నా యూనివర్సిటీ - చెన్నై, సావిత్రీబాయి పూలే యూనివర్సిటీ - పూణే, ఎస్ ఆర్ ఎం ఐ ఎస్ టీ - చెన్నై, పంజాబ్ యూనివర్సిటీ పంజాబ్ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మరో 12 కాలేజీ జట్లు ఈ టోర్నమెంట్‌లో పోటీ పడుతున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టీజీఎస్ సీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వీ. బాలకిష్టా రెడ్డి హాజరయ్యారు. ఇతర ప్రముఖులు సీనియర్ ప్రొఫెసర్ ఎల్.బి. లక్ష్మీకాంత రథోడ్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మెంబర్, డా. వి కౌల్, ఏఐయూ పరిశీలకుడు, వల్లూరుపల్లి రాజశేఖర్, చైర్మన్, విజ్ఞాన జ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ సైన్సెస్ (వీజేఐఏఎస్), విజ్ఞాన జ్యోతి నుంచి డా. జి. శ్రీరామ, డా. ఎన్. అరుణ, బి. సునీల్ కుమార్, రాజేష్ కుమార్, కె. దీపలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల లో క్రమశిక్షణ, నాయకత్వం, స్థైర్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఫర్ విమెన్‌ను నిర్వహించడం మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో మన నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. నాలుగు రోజుల పాటు టేబుల్ టెన్నిస్ మ్యాచ్‌లు కొనసాగుతాయని తెలియజేశారు.

## అసెంబ్లీ సమావేశాలలో విద్యాహక్కు చట్టం అమలుకై తీర్మానం చేయాలి : నల్ల లక్ష్మణ్



ధర్నాలో నినాదాలు చేస్తున్న బహుజన ప్రజాశక్తి నేతలు

**ధర్నాచౌక్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ సమావేశాలలో విద్యాహక్కు చట్టం అమలుకై తీర్మానం చేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బహుజన ప్రజాశక్తి, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులలో ఒక్కటైన విద్యాహక్కు చట్టాన్ని ఇంతవరకు మన పాలకులు అమలుచేయలేదని విమర్శించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలు, కళాశాలల సంఖ్య పెంచాలని, 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు ఉన్న విద్యార్థులకు ఉచిత నిర్బంద విద్య అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజులు నియంత్రించాలని, పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలో సరైన సౌకర్యాలు కల్పించాలని, పెరుగుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని, పాఠశాలల సంఖ్యను పెంచాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 25 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం పూర్తి చేయాలని, విద్యను ప్రైవేటు చేయకుండా కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి, విద్యాహక్కు చట్టం అమలుచేయకపోతే రాబోయే రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నల్లా రాధాకృష్ణ, భాషా, సత్యనారాయణ, ఏర్పుల విష్ణు, సానం ప్రకాష్, ఇటికాల రాణి, మంతెల గోపి పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ తరపున ఎడ్యుకేషన్ కిట్ పంపిణీ



పిల్లలకి కిట్స్ పంపిణీ చేసిన సోమశేఖర్‌రెడ్డి

**జీడిమెట్ల, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

స్మైల్ ఫౌండేషన్ తరపున ఎంపీపీ ఎస్ సూరారం కాలనీలోని పిల్లలందరికీ ఎడ్యుకేషన్ కిట్ స్కూల్ బ్యాగ్స్ లంచ్ బాక్స్ వాటర్ బాటిల్ షటిల్‌ను కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తనయుడు గుడిమెట్ల సోమశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. దీనికి స్మైల్ ఫౌండేషన్ మేనేజర్ కిషోర్, సరిత, సుజాత, నాస్మిన్ ల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, నరేందర్ రెడ్డి, విజయ్ కుమార్, ప్రభాకర్ నాయుడు, సుధాకర్ ముదిరాజ్, స్కూల్ యాజమాన్యం హెడ్ మాస్టర్ వెంకటేశం, మల్లికార్జున్, విజయలక్ష్మి, స్వప్న టీచర్, పిల్లలు పాల్గొన్నారు.

### దోమల నివారణకు చర్యలు తీసుకోండి : బిక్షపతి యాదవ్



వినతిపత్రం అందజేస్తున్న బిక్షపతి యాదవ్

**నిజాంపేట్, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను బిక్షపతి యాదవ్ కోరారు. శనివారం నిజాంపేటలోని వివిధ కాలనీలలో దోమల వలన కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రతి రెండు రోజులకు ఒకసారి ఫాగింగ్ చేపట్టాలని సానిటేషన్ ఇంచార్జ్ జయరాజ్‌కి బిక్షపతి యాదవ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కి ఫోన్ ద్వారా దోమల సమస్యతో పాటుగా ఇతర కాలనీ సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో బిక్షపతి యాదవ్ ,సుమన్ రావు, సచిన్, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

## బిజెపి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆనంద్



**బేగంపేట డిశంబరు 27,ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నెమలి ఆనంద్ (నందు) నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బేగంపేట లోని ఆనంద్ కార్యాలయం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సందడితో నిండిపోయింది. కార్యాలయం వద్ద టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆనంద్‌ను పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. మిఠాయిలు తినిపించారు. బీజేపీ తనపై నమ్మకంతో మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లాలో బీజేపీ పార్టీ పటిష్టతతో పాటు డివిజన్‌లో కూడా బూత్ స్థాయిలో మరింత పటిష్టతకు నాయకులు, కార్యకర్తల సహకారంతో కృషి చేస్తానన్నారు. నెమలి ఆనంద్‌కు అభినందనలు తెలియజేసిన వారిలో సనత్‌నగర్ బీజేపీ నాయకులు భిక్షపతిగౌడ్, సురేష్ రాహుల్, దశరథ్, బాబు, నర్సింగ్, సందీప్‌వర్మ, మల్లికార్జున్‌గౌడ్, అనిల్‌గౌడ్, ప్రశాంత్, పెద్ది, అనిల్, రాజు, ప్రమోద్ తదితరులు ఉన్నారు.

## పెరుమాల్ దేవాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు



పెరుమాల్ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అయ్యప్ప స్వామి మాలదారణ చేసి శబరిమల యాత్రకు బయలు దేరుతున్న సందర్భంగా శనివారం సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి వేద పండితుల చేత ఆశీర్వచనం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యమూర్తి, చైర్మన్ వెంకట్ రాజు, గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్, ప్రధాన అర్చకులు సారధి రాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజలు స్వామి వారి అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం 5వ వార్డు వాసవి నగర్‌లోని మనింగ్డ అంజనేయులు, హరిశంకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేసిన కార్పొరేటర్



కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** మోండా డివిజన్ సాంమూర్తి నగర్‌లో నివాసం ఉంటున్న పలువురికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్‌ల సమక్షంలో లబ్ధిదారుడికి అందజేశారు.

## 359వ ప్రకాష్ ఉత్సవ గురు గొబింద్ సింగ్ జయంతి ఉత్సవాలు



**బేగంబజార్, డిసెంబర్ 27ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా శాంతి-సౌహార్దాల సందేశాన్ని విస్తరించిన గురు గోబింద్‌సింగ్359వ ప్రకాష్ ఉత్సవ్‌ను గౌలిగూడ సెంట్రల్ గురుద్వారాలో ఘనంగా నిర్వహించారు. గురుద్వారాలో సిక్కు భక్తులు గురుగ్రంథ్ సాహిబ్‌కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రధాన ముగింపు కార్యక్రమం, ప్రభంధక కమిటి, సెంట్రల్ గురుద్వారా సాహిబ్, గౌలిగూడ ఆధ్వర్యంలో జరిగింది. భారీసంఖ్యలో విశాల్‌దీవాన్ (భారీసభ) గురుగ్రంథ్ సాహిబ్ జీ సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి, మానవ, గౌరవం, మత స్వేచ్ఛపై ఆయన బోధనలు అందరికి గుర్తు చేశారు. సభఅనంతరం సంప్రదాయంగా గురుకా లంగర్‌కా అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రభందక్ కమిటి అధ్యక్షులు ఎస్.ఇంద్రసింగ్ లతోపాటు వందలాది మంది సిక్కులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అధికారులు



బాధ్యతలు స్వీకరిస్తున్న వాణిశ్రీ



బాధ్యతలు స్వీకరిస్తున్న శంకర్‌సింగ్



ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రియాంక అల

**జూబ్లీహిల్స్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జోన్లు, సర్కిళ్ల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో జోన్లకు, సర్కిళ్లకు అధికారుల బదిలీ చేపట్టింది. ఇందులో భాగంగా ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా ప్రియాంక అల బాధ్యతలను స్వీకరించారు. 2016 బ్యాచ్‌కు చెందిన ఆమె తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గతంలో ఆమె జీహెచ్ఎంసీలోనూ చేసిన అనుభవం ఉంది. కాగా ఇప్పటివరకు ఇక్కడ జోనల్‌కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అనురాగ్‌జయంతిని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. కాగా బోరబండ సర్కిల్(37) డిప్యూటీ కమిషనర్‌గా ఎన్. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే యూసుఫ్‌గడ సర్కిల్(38) డిప్యూటీ కమిషనర్‌గా డి. శంకర్‌సింగ్ బాధ్యతలను స్వీకరించారు.

## సుబ్బలక్ష్మి సాహిత్యం తెలుగు సమాజం తెలుసుకోవాలి : ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే





సదస్సులో కీలకోపన్యాసం చేస్తున్న కాత్యాయని విద్మహే, మృణాళిని, నరసింహారెడ్డి తదితర అతిథులు

**రవీంద్రభారతి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** శతజయంతి జరుపుకుంటున్న శివరాజు సుబ్బలక్ష్మి సాహిత్యం ఈ తరానికి పరిచయం, తెలుగు సమాజం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రముఖ విమర్శకురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్తంగా రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన శివరాజు సుబ్బలక్ష్మి శతజయంతి సదస్సులో కాత్యాయని కీలకోపన్యాసం చేశారు. సుబ్బలక్ష్మి సాహిత్యం, చిత్రకళల్లో రాణించిన తీరును, ఆ రంగాల్లో కనబరిచిన ప్రతిభ అద్భుతమని, స్త్రీల సాహిత్యం సమాజానికి నిజమైన ప్రతిబింబంగా నిలుస్తుందని అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సంచాలకురాలు ప్రొఫెసర్ సి.మృణాళిని స్వాగతోపన్యాసంలో సుబ్బలక్ష్మి మహారచయిత బుచ్చిబాబు భార్య మాత్రమే కాకుండా ప్రముఖ రచయిత్రిగా, నవలాకారిణిగా, చిత్రకారిణిగా గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ శివరాజు సుబ్బలక్ష్మి కుమారుడు ద్రోణంరాజు బుచ్చి వెంకట సుబ్బారావు, శీలా సుభద్రదేవి, సి.భవానిదేవి పాల్గొనగా సుబ్బలక్ష్మి నవలలపై సింగరాజు రమాదేవి, కథానికలపై మురాడి శ్యామల, చిత్రకళపై వారణాసి నాగలక్ష్మి, పి.జ్యోతి మాట్లాడారు. తెలుగుశాఖ సహాచార్యులు, అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు డా. ఎస్.రఘు సమన్వయకర్తగా వ్యవహరించారు.

## రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని మానుకోవాలి - ఇన్‌స్పెక్టర్ సీతయ్య



రౌడీలకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** రౌడీషీటర్లు తమ నేర ప్రవృత్తిని మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలని ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య హితవు పలికారు. శుక్రవారం రాత్రి స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించి రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రౌడీషీటర్లకు పలు హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి నేరాలలో తల దూర్చిన కఠిన చర్యలు తప్పవన్నారు. నేరచరిత్రుల కదలికలపై నిరంతరం పోలీసుల నిఘా కొనసాగుతుందన్నారు. అర్ధరాత్రి వరకు సంచరించటం, భూ తగాదాలలో తలదూర్చటం, చబుత్రాలపై తిష్టవేసి వేధించటం వంటి చర్యలకు దిగితే కఠినంగా అణచివేస్తామన్నారు. నేరాలు చేసి కేసులలో ఇరుక్కొని కుటుంబాలకు దూరం కావద్దని సచ్చజెప్పారు.

### ప్రతి ఒక్కరూ సామాజిక సేవను అలవరచుకోవాలి : మాజీ గవర్నరు బండారు దత్తాత్రేయ





డా. రఘును బిరుదు, అవార్డుతో సత్కరిస్తున్న దత్తాత్రేయ, గొల్లకృష్ణ తదితర అతిథులు

**నాంపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** సామాజికసేవ అత్యుత్తమమైనది, సమాజంలోని ప్రతీఒక్కరూ సామాజికసేవను అలవరచుకొని ఎదుటివారికి తనవంతు సహాయంగా చేయగలిగినది అందించాలని మాజీ కేంద్రమంత్రి, హర్యానా రాష్ట్ర మాజీ గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2025, డాన్స్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ గత 40 వసంతాలుగా అత్యుత్తమ సామాజిక సేవలందిస్తున్న డా. రఘు అరికపూడిని ఘనంగా సత్కరించి సేవాశిరోమణి బిరుదు, ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డు ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. అనంతరం డా. రఘు 4దశాబ్దాల సామాజిన సేవాప్రస్థానంపై వెలువరించిన సావనీర్‌ను దత్తాత్రేయ ఇతర అతిథులతో కలిసి ఆవిష్కరించారు. చివరిగా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గొల్లకృష్ణ అవార్డుల జ్యూరీ సభ్యులకు, అవార్డు గ్రహీతలకు శుభాభినందనలు తెలిపారు.

### మహంకాళి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా మల్లంపేట రమేష్‌రామ్

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మల్లంపేట రమేష్‌రామ్ నియమితులైనట్లు మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్ ప్రకటించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్‌ల ఆదేశాల మేరకు ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్‌గా పనిచేస్తున్న రమేష్‌రామ్‌ను మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో శత రుద్రాభిషేకం,వాస్తు హోమాలు



ప్రత్యేక పూజలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా రెండవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులచే మహాన్యాస పారాయణము, శ్రీ అయ్యప్ప స్వామివారికి శత రుద్రాభిషేకము, వాస్తు పూజ, వాస్తు హోమాలు, వాస్తు బలి వంటి విశేష పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి ఏనుగు అంబారిపై కూకట్‌పల్లి గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగింపు మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 31వ తేదీన జరగనున్న పడిపూజలో ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు

### సగర యువజన సంఘం నూతన పాలకవర్గం నియామకం

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

యువజన సంఘం జగద్గిరిగుట్ట నూతన అధ్యక్షులుగా బీసం సంపత్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా కె పి కిషోర్ సాగర్, కోషాదికారిగా కె సుమన్ సాగర్, ఉపాధ్యక్షులుగా చిలుకా చంద్రశేఖర్ సాగర్, అస్కాని శ్రీనివాస్ సాగర్, సంయుక్త కార్యదర్శులుగా ఎం రాజు సాగర్, సిహెచ్ సంజీవ్ సాగర్, వి కిషోర్ సాగర్, కె మల్లికార్జున్ సాగర్, ఉపకోషాధికారులుగా జి చంద్రశేఖర్ సాగర్, ఎ భరత్ సాగర్, జీ చిన్నసాగర్, బి సతీష్ సాగర్, క్రిడా, ప్రచారకార్యదర్శులుగాజీ వినోద్ సాగర్, సిడి రమేష్ సాగర్, కార్య నిర్వాహణ కార్యదర్శులుగా ఎ హరికృష్ణ సాగర్, డి శివ సాగర్, జి భాను సాగర్, ఎస్ శివసాగర్, గౌరవ సలహాదారులు ఏ.శ్రీనివాస్ సాగర్ (రాచాల), కె శేఖర్ సాగర్, జి ప్రవీణ్ సాగర్, ఎం మురళీ సాగర్, కార్యవర్గ సభ్యులుగా వై రాజు సాగర్, సి హెచ్ కళ్యాణ్, డి రమేష్ సాగర్, ఎం వినోద్ సాగర్, వి పూర్ణ చందర్ సాగర్, డి రవి సాగర్ తదితరులు నియమితులయ్యారు.

### సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ గుట్టురట్టు

ముగ్గురి డ్రగ్స్ పెడ్లర్స్, ఐదుగురు వినియోగదారుల అరెస్ట్.

**జీడిమెట్ల, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ గుట్టురట్టు చేశారు పోలీసులు. ఈ మేరకు ముగ్గురి డ్రగ్స్ పెడ్లర్స్, 5 గురు వినియోగదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ వారిలో మల్లారెడ్డి ఆసుపత్రిలో పని చేసే ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు అవ్వడం గమనార్హం. శనివారం ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలో ఓ గదిలో గుట్టుగా డ్రగ్స్ విక్రయిస్తుండగా సైబరాబాద్ మేడ్చల్ ఎస్ ఓ టీ పోలీసులు 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి 4 లక్షల విలువ చేసే 70గ్రాముల ఎండిఎంఏ డ్రగ్, రెండు కార్లు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. న్యూ ఇయర్ వేడుకల కోసం, పార్టీలు చేసుకునేందుకు బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ రవాణ చేస్తుండగా పట్టుకున్నట్లు మేడ్చల్ ఎస్‌ఓటి పోలీసులు తెలిపారు.

## డీలిమిటేషన్‌లో దూద్‌బౌలి డివిజన్ పేరు పెట్టినందుకు హర్షం

**చార్మినార్, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

జిహెచ్ఎంసి డీ లిమిటేషన్‌లో దూద్‌బౌలి డివిజన్ పేరును తిరిగి పెట్టినందుకు బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దూద్ బౌలి డివిజన్ పేరును ఫైనల్ డీ లిమిటేషన్‌లో పెట్టినందుకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ హేమంత్ పటేల్‌కు రాజేష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశా రు. బహదూర్‌పుర నియోజకవర్గాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ జోన్‌లో కలపటం వల్ల బహదూర్‌పుర నియోజకవర్గం పాలన పరంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. మా సూచనలను పరిగణలోకి తీసుకుని మార్పులు చేర్పులు చేసి నియోజకవర్గంలోని పలు డివిజన్ల సరిహద్దులను నియమించినందుకు, దూద్‌బౌలి డివిజన్‌ను పేరును తిరిగి పెట్టినందుకు ఆయన జిహెచ్ఎంసి అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.





పాపపేరు : తేజస్విని

తల్లిదండ్రులు : శ్వేత కిరణ, విజయ్ కుమార్

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
టెండర్ ప్రకటన (ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా)
నిటి నం. 31/EE/GHMC/DIV-21/2025-26, తేది: 24.12.2025
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా (06) పనుల కొరకు అంచనా ధర: రూ.95.40 లక్షలతో నం. 31/EE/GHMC/DIV-21/2025-26 (ఐటమ్ నం.1 నుండి 04) ప్రకారం టెండర్లు పిలువబడుచున్నవి. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ వెబ్‌సైట్‌పై బిడ్స్ యొక్క అమ్మకం ప్రారంభం: 29.12.2025 మ.02.00 గం. ఆపై నుండి మరియు బిడ్స్ దాఖలు చివరి తేది: 05.01.2026 మ.02.00 గం.వర్కు. మరియు బిడ్స్ అమ్మకం దాఖలు సమయానికి ఒక గంట ముందే ముగింపు, తదుపరి వివరాలకు వెబ్‌సైట్ https://tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, SLP జోన్, GHMC
DIPR.No.12660-PP/CL/Advt/1/2025-26, తేది: 27.12.2025

## అయ్యప్ప దేవస్థానంలో వైభవంగా మండల పూజ



అయ్యప్ప స్వామిని దర్శించుకుంటున్న బండ కార్తిక రెడ్డి

**తార్నాక, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** లాలపేటలోని శ్రీ లక్ష్మీ గణపతి సాయి అయ్యప్ప దేవస్థానం లో శనివారం 35వ మండల పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలోగణపతి హోమం, నవ కళాశాభిశేకం, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి పూజ, సహస్ర అష్టోత్తరం, తదుపరి భజన, అయ్యప్ప పడిపూజ తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు హాజరైనారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షుడు బుద్ధ బాల్ రాజ్ గుప్తా, కమిటీ సభ్యులు, గురు స్వాములు రమేష్ గుప్తా గురుస్వామి, ఎల్.ఎల్.బి శ్రీనివాస్, మల్లికార్జున్, మహేష్ ముదిరాజ్, బాబా అశోక్, దత్తు, రైల్వే శ్రీను, ధనరాజ్, జగన్మోహన్ రావు, పేపర్ శ్రీనివాస్, జగన్ రెడ్డి, రాము, ప్రవీణ్,, గణేష్ యాదవ్, సదా, జగన్ ముదిరాజ్, ప్రవీణ్ గుప్తా, లోకేష్ గుప్తా, వీరప్ప, పరమేష్, మామ శీను, చరణ్ గౌడ్, స్వరాజ్, బాచి, జాన్ ముదిరాజ్, నేతలు బండ చంద్రారెడ్డి,వీరన్న, టెంపుల్ సాయి,కిషోర్ యాదవ్, సునీల్ ముదిరాజ్, సుక్క గణేష్ ముదిరాజ్, బాలకృష్ణ యాదవ్, భబన్, పవన్ ముదిరాజ్,పోత రాజ్, స్వరాజ్ తదితరులున్నారు.

## సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడిగా కండాడి నాగేశ్వర్‌రెడ్డి

**తార్నాక, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** బిజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడుగా అంబర్ నగర్‌కు చెందిన కండాడి నాగేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గతంలో నాగేశ్వర్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గం అసెంబ్లి కన్వీనర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మన్, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, మేకల సారంగపాణి, అధ్యక్షుడు భరత్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు.



కండాడి నాగేశ్వర్ రెడ్డి

### వైకుంఠ ఏకాదశి సందర్భంగా నాలుగు కోట్ల నామ జపం

**మల్కాజిగిరి డిసెంబరు27,ప్రభాతవార్త :**
వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈనెల 30వ తేదీ మంగళవారం నాలుగు కోట్ల నామ జప సంకీర్తన నిర్వహించనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బృందావన్ గార్డెన్స్ లో మంగళవారం 3333 మంది భక్తులచే నాలుగు కోట్ల నామ జపం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చతుర్ధ వార్షిక ద్వాదశ ఆవృతి సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన గుంజల సేవ కళ్యాణోత్సవం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి కృపత్తులు కాగలరని నిర్వాహకులు తెలిపారు

### ఘనంగా అయ్యప్ప స్వామి వారి పల్లకి ఊరేగింపు



ఓల్డ్ మలక్ పేట్‌లో అయ్యప్ప స్వామి వారి పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**మలక్ పేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ఓల్డ్ మలక్ పేట్ లో శ్రీ మల్లికార్జున స్వామి, అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో మేళా తాళాల నడుమ కన్నులపండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి పల్లకి ఊరేగింపు కార్యక్రమం ఓల్డ్ మలక్ పేట్ మున్సిపల్ కాలనీ, మటన్ మార్కెట్, పంచశీల గ్రంథాలయం, పోచమ్మ దేవాలయం తదితర ప్రాంతాల మీదుగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బి. రాము యాదవ్, పోచమ్మ దేవాలయం వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, రామకృష్ణ, చౌకి ప్రసన్నలక్ష్మి, డాక్టర్ పుష్ప, విజయలక్ష్మి, నాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

### బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి : లచ్చిరెడ్డి



సిసిరోడ్డు నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం. డిసెంబర్.27.ప్రభాతవార్త.**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో 34.00 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సీ.సీ రోడ్ల పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ త్వరలోనే ఒకటొకటిగా అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ కార్తీక్, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.



పారిశుద్ధ్య కార్మికుల కు దుప్పట్లు పంపిణీచేస్తున్న సి.ఐ. మహేష్ గౌడ్,భావన శ్రీనివాస్.

## ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి : ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి డిసెంబరు27,ప్రభాతవార్త :**
మౌలాలి దర్గా వద్ద జనవరి 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న అన్యూల్ ఉర్స్ ఉత్సవాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమగ్రంగా కల్పించాలని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, శానిటేషన్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉర్స్ ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఉర్స్ ఉత్సవాల కాలంలో ప్రతిరోజూ సమర్థవంతమైన పారిశుధ్య నిర్వహణ చేయాలి జలమండలి ద్వారా ప్రతిరోజూ మూడు ట్యాంకర్లతో త్రాగు నీటి సరఫరా కల్పించాలిభక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు , విద్యుత్ అవసరాల కోసం అదనపు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి ఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు తమ అవసరాలను ఎమ్మెల్యేదృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు డీఈ మహేష్, లౌక్య, ఏఈలు మధురిమ, సత్యలక్ష్మి, ఏఎంహెచ్ఓ డాక్టర్ మంజుల, ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీనివాస్ రెడ్డి, స్ట్రీట్ లైట్స్ డీఈ విజయ్ కుమార్, ఏఈ వెంకటేష్, మౌలాలి దర్గా ఉర్స్ ఉత్సవాల నిర్వాహకులు సూపరిండెంట్ మీర్ అష్రఫ్ అలీ, రజా అలీ, సోహెల్, షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు అమిరుద్దీన్, ఉస్మాన్, ఇబ్రహీం, భాగ్యనంద్, వంశీ ముదిరాజ్, నర్సింగ్ రావు, శైలేందర్, నవాబ్, ఉష, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్యమకారుల వినతి



**తుర్కయంజాల్ డిసెంబర్ 27,ప్రభాతవార్త**
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరుతూ శనివారం తొర్రూరు క్యాంప్ ఆఫీస్ వద్ద ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా 29 రోజున శీతాకాల సమావేశం జరుగుతున్న సందర్భంగా ఉద్యమకారుల గురించి మాకు ఇచ్చిన హామీలపైన మాట్లాడవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షు జెనిగె విష్ణువర్ధన్, మాట్లాడుతూ...అమరవీరుల బలిదానాలతో తెలంగాణ ఉద్యమకారుల పోరాటాలు, ఎన్నో త్యాగాల తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారు లను పూర్తిగా విస్మరించింది. ఉద్యమకారుల ఆకాంక్షను తుంగలో తొక్కడం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలాన్ని, పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని 6 గ్యారంటీ హామీలతో హామీ ఇవ్వడం అయింది. ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమకారులు ముఖ్యభూమికను పోషించడం అయింది. మీరు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు నక్క జంగయ్య గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్కారాం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ సర్కిల్ పేరును మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : రఘువర్ధన్ రెడ్డి

**పీర్జాదిగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణలో భాగంగా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ కూడా విలీనం అయిన విషయం విదితమే, మొదట పీర్జాదిగూడ సర్కిల్ పేరు కేటాయించి ఇప్పుడు పీర్జాదిగూడ సర్కిల్ పేరుని తొలగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ పిఎంసి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పీర్జాదిగూడ సర్కిల్ పేరును యధావిధిగా కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడ్డ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కేవలం 5 సంవత్సరాలలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నాటి పాలకవర్గం చేసిన అభివృద్ధి దేశంలో, రాష్ట్రంలో అనేక అవార్డులను, రివార్డులను తెచ్చిపెట్టడమే కాక అనేక దేశంలోనే మునిసిపాలిటీల నుండి అధికారులు స్టడీ టూర్ చేసేలా, పర్యటించేలా చేసిందని చెప్పాలి. అసెంబ్లీలో సైతం పలుసార్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి గురుంచి నాటి మంత్రులు ప్రస్తావించడం గమనార్హం. తడి,పొడి చెత్త ను వేరువేరుగా సేకరించడం, వ్యర్థాలతో ఎరువులను తయారు చేయడం, చెత్త డంపింగ్ లేకుండా చూడడం, అట్టి వ్యర్థాల ద్వారా ఆదాయాన్ని పొందడం, అధునాతన స్మశాన వాటికను అన్ని మతాల వారికి ఒకే దగ్గర అభివృద్ధి చేయడం, అత్యదిక శాతం గ్రీనరీని తయారు చేయడం, అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని ఏర్పాటు చేయడం, ఎఫ్ ఎస్ టి పి ప్లాంట్ ని ఏర్పాటు చేసి మల,మూత్ర వ్యర్థాలను ఎరువుగా మార్చడం, చెరువు కట్టలను మినీ ట్యాంక్ బండ్ గా పునర్నిర్మించడం, కరోనా ఐసోలాషన్ సెంటర్ లతో అనేక మందికి వైద్యం అందించడం, సెట్విన్ ద్వారా అనేక వేలాదిమంది మహిళకు, యువతీ యువకులకు వృత్తి మెలకువలు నేర్పించి ఉపాధి అవకాశాలను కల్పించడం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పీర్జాదిగూడ పేరు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

అంతేకాకుండా వరంగల్ ప్రధాన రహదారి ఉండడం పోలీస్ స్టేషన్, కోర్టు ఉండడం, విశాలమైన మున్సిపల్ కార్యాలయం ఇవన్నీ పీర్జాదిగూడ సర్కిల్ గా ఏర్పడడానికి కావలసిన అర్హతలు. ఇలాంటి పీర్జాదిగూడ సర్కిల్ పేరును మారుస్తూ రాజకీయం చేయడం తగదని, కొందరు అధికార పార్టీ నాయకులు కావాలనే పీర్జాదిగూడ పేరు మారడానికి కారణమని, యావత్ పీర్జాదిగూడ ప్రజ లు, బిఆర్ఎస్ పార్టీ మొదట కేటాయించినట్లు పీర్జాదిగూడ సర్కిల్ పేరు ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

## బడంగ్‌పేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా త్రిల్లేశ్వర్‌రావు

**సరూర్‌నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** పునర్వవస్థీకరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నూతనంగా ఏర్పాటైన బడంగ్‌పేట్ సర్కిల్-16 కొత్త డిప్యూటీ కమీషనర్‌గా టిఎస్‌విఎన్ త్రిల్లేశ్వర్‌రావు నియమితులయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు అదే విధంగా జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు ఇటీవల బృహత్తర హైదరాబాద్ మహనగరంలో విలీనమైన సంగతి అందరికీ తెలిసిందే. అయితే విలీనమైన మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లలో కొత్తగా నాదర్‌గుల్ (57), ప్రశాంతిహిల్స్ (58), జిల్లెలగూడ (59), మీర్‌పేట్ (60), బడంగ్‌పేట్ (61), బాలాపూర్ (62) డివిజన్లు ఏర్పాటు కావడం జరిగింది. ఈ డివిజన్లకు సంబంధించి కొత్తగా బడంగ్‌పేట్ సర్కిల్ (16)ను సైతం ఏర్పాటు చేశారు. అయితే అన్ని వసతులు, సదుపాయాలు ఉన్న పాత బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్నే కొత్తగా ఏర్పాటైన బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంగా మార్చారు. ఈ నేపథ్యంలో సర్కిల్ మొట్టమొదటి డిప్యూటీ కమీషనర్‌గా త్రిల్లేశ్వర్‌రావును నియమించారు.



బాధ్యతలు చేపట్టిన త్రిల్లేశ్వర్‌రావు

ఇటీవల వరకు ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా పని చేసిన ఆయనను పునర్వ్యవస్థీకరించిన జిహెచ్ఎంసిలోని బడంగ్‌పేట్ సర్కిల్ నెం.16కు డిసిగా పోస్టింగ్ ఇచ్చారు. అయితే శనివారం ఆయన ఇక్కడి కార్యాలయానికి వచ్చి డిప్యూటీ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా త్రిల్లేశ్వర్‌రావు గతంలో బడంగ్‌పేట్ నగర పంచాయతీగా ఆవిర్భవించి పాలకవర్గం ఏర్పాటైన సమయంలో 2014లో ఇదే ప్రాంతంలో కమీషనర్‌గా పని చేయడం గమనార్హం.

### భూలక్ష్మీనగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**వనస్థలిపురం. డిసెంబర్.27.ప్రభాతవార్త**
హైకోర్టు కాలనీ డివిజన్ పరిధిలోని భూలక్ష్మీనగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా యమ్. లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా సి హెచ్ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా యం. దేవేంద్ర శాస్త్రీ సంయుక్త కార్యదర్శిగా వై.మల్లిఖార్జునరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. పల్లారావు, కోశాధికారిగా బి. మల్లిఖార్జునరావు, కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖరరెడ్డి, నజీర్ అహమ్మద్ బేగ్, పూర్ణచందర్ రావు, నాగేశ్వరరావు, డాక్టర్ పద్మంజన్ బాబు, కేవీ సుబ్రహ్మణ్యం లు ఎన్నికయ్యారు.

### జల్‌పల్లి సర్కిల్ డిసిగా వెంకట్‌రామ్

**సరూర్‌నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన జిహెచ్ఎంసి జల్‌పల్లి సర్కిల్-17 డిప్యూటీ కమీషనర్ (డిసి)గా బి.వెంకట్‌రామ్ బాధ్యతలు చేపట్టారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డీలిమిటేషన్ సందర్భంగా మహానగరంలో విలీనమైన జల్‌పల్లి మున్సిపాలిటీలో షాహిన్‌నగర్, పహడీషరీఫ్, జల్‌పల్లి డివిజన్లు ఏర్పాటైన సంగతి విదితమే. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని మామిడిపల్లి మాత్రమే జల్‌పల్లి డివిజన్‌లో కలిపారు. ఇదిలా ఉండగా ఈ మూడు డివిజన్లకు సంబంధించి ఏర్పాటైన జల్‌పల్లి సర్కిల్ పూర్తి స్థాయి డిప్యూటీ కమీషనర్‌గా ఇక్కడే కమీషనర్‌గా పని చేసిన వెంకట్‌రామ్‌కు అవకాశం కల్పించడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన శనివారం డిసిగా బాధ్యతలను ప్రారంభించారు.

## ప్రజలకు సౌలభ్యంగా ఉండే విధంగా సర్కిల్ ఏర్పాటు చేయాలి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**
జిహెచ్ఎంసి పరిధిలో నాగోల్ సర్కిల్‌కు సంబంధించి, ఆరు డివిజన్లో ప్రజలకు సౌలభ్యంగా సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.జిహెచ్ఎంసి పరిధిలో ఏర్పాటు చేస్తున్న నూతన సర్కిల్లో, డివిజన్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పెద్దఅంబర్‌పేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేయడానికి పూనుకున్న అధికారులు, ప్రజల అసౌకర్యాన్ని కూడా గమనించాలన్నారు.ఒక పక్కన మూడు డివిజన్లో ప్రజలకు 12 కిలోమీటర్ల దూరం అవుతుందని, ప్రజలు వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి 12 కిలోమీటర్లు ప్రయాణం చేయాలా అని ప్రశ్నించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని, తట్టి అన్నారం గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిలో శాశ్వత సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

### మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా కోఆర్డినేటర్ వడ్డే శ్రీధర్

**ఉప్పల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మానవ హక్కుల కౌన్సిల్ మల్కాజిగిరి జిల్లా కోఆర్డినేటర్‌గా వడ్డే శ్రీధర్ నియమితులైయ్యారు. ఈ మేరకు సంస్థ చైర్మన్ మాధవ్ శనివారం హబ్సిగూడలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వడ్డే శ్రీధర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చైర్మన్ మాధవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తన శక్తి మేరకు పనిచేస్తానని పేర్కొన్నారు. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున స్పందించి అవసరమైన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితులకు రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో రక్తం ఇస్తున్న యువకులు

**వనస్థలిపురం డిసెంబర్.27.ప్రభాతవార్త.**
మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటి అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం వైదేహినగర్ పార్క్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని 61 సార్లు రక్తదానం చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ రామ సుబ్బారెడ్డి, చేపూరి శంకర్, ఆలకుంట. రాము ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులను చేపూరి శంకర్ అభినందించి... వారికీ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని... ఇతర దానాల కంటే రక్త దానం గొప్పదని అన్నారు. రక్తదాతలే నిజమైన హీరోలు అని అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 9 మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని అన్నారు. తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి... రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నామని అన్నారు.. దేశంలో రోజుకు 12 వేల మంది తలసేమియా బాధితులు మరణిస్తున్నారని..వారి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు వచ్చి రక్త దానం చేయాలనీ కోరారు.ఐఎఫ్ఎల్ మేనేజర్ ప్రశాంత్ ఎస్ సి ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గంగం శివశంకర్, అంబేద్కర్ సేన నేషనల్ ప్రెసిడెంట్ మన్నే శ్రీధర్ చేపూరి సునీత ఉమా, రాణీ, ముద్దంభాగ్యమ్మ గంజి వెంకటేష్ బాలరాజ్ అశోక్ సందీప్ రెడ్డిక్రాస్ సిబ్బంది బ్లడ్ డోనర్స్ పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న చిలుక ఉపేందర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**
ఆర్.కె.పురం డివిజన్ పరిధిలోని వాసవికాలనీలో కొలుకుల పల్లి గణేష్, శశాంక్, ఆదిత్యల ఆధ్వర్యంలో గురు స్వామి కాసోజు శ్రీశైలంచారి సమక్షంలో అయ్యప్పస్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడి పూజతో ఆ ప్రాంతమంతా అయ్యప్పస్వామి నామస్మరణ, శరణుఘోషతో మార్మోగింది. హరిహరసుత అయ్యప్పస్వామి మహపడి పూజను గురుస్వాముల ఆధ్వర్యంలో మంగళ హారతినీ ఘనంగా నిర్వహించారు. నర్సింగ్‌రావ్ గురుస్వామి భజన బృందం వారి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. వందలాది మంది భక్తులు భజనలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. స్వాతి గణేష్ నేతృత్వంలో స్వాములకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయస్వామి మాజీ చైర్మెన్ జగిని రమేష్‌గుప్తా, పెద్దవూర సైదులు, కుర్నాల శ్రీనివాస్, అంజి,నగేష్,లక్ష్మయ్య,వెంకట్, పాండు, మహేష్, స్వా ములు గోవింద్ మల్లేష్, పగడాల వెంకటేష్, శ్రీను, శ్యామ్, కామోజీ రవి, ఆంజనేయులుగౌడ్, కామోజీ కొండల్ పాల్గొన్నారు.

### డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి : బద్దం



కాలనీలో పర్యటిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ త్యాగరాజునగర్ కాలనీలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలను జలమండలి డివిజన్ మేనేజర్ రజితతో కలిసి శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ బ్లాకేజీల కారణంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా సమస్య పరిష్కరించాలని సూచించారు. తరచూ బ్లాకేజీ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, తాత్కాలికంగా శుభ్రపరిచే పనులతో పాటు దీర్ఘకాలిక పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు స్పందించిన జలమండలి అధికారులు డ్రైనేజీని సాంకేతికంగా సమీక్షించి, అవసరమైతే నూతన డ్రైనేజ్ పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని కార్పొరేటర్ కు, కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మురళి, ఫణి, భీమ్‌రావు, మధు, రవి, జలమండలి కాంట్రాక్టర్ శ్రీకాంత్, బీజేపీ నాయకులు సిద్ధు, రఘునందన్‌జోషి, టీంకు, గిరీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో విద్యుత్ శాఖ అధికారుల ప్రజాబాట



రామంతాపూర్‌లో ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఇ వెంకన్న, ఎడిఇ రవీందర్, లావణ్య తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో విద్యుత్ శాఖ అధికారులు శనివారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, ఎడిఇ రవీందర్, ఎఇ లావణ్య, విద్యుత్ శాఖ అధికారులు ప్రతాప్‌రెడ్డి, సారయ్య, శ్రీనివాస్, వెంకటేష్, అర్టిజన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రూ.కోటి 25లక్షలతో సిసి రోడ్డు పనులు : రజితరెడ్డి



ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ న్యూ భరత్‌నగర్ కాలనీలో రూ.కోటి 25లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని సూర్యనగర్, న్యూభరత్‌నగర్ కాలనీలో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇ రాజ్‌కుమార్, న్యూభరత్ కాలనీ అధ్యక్షుడు జాజుల నగేష్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు పూస మల్లేశం, ఉపాధ్యక్షులు మెట్టు కనక రెడ్డి,బండి మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కప్పరి యెల్లేష్ కుమార్, ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి,సభ్యులు చౌడమ్మా, గుండ్లపల్లి మాలతి, తుంగ వెంకటమ్మ, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, పంగ నరసింహారెడ్డి, దోమకొండ నరసింహులు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి, రవియాదవ్, మిశ్రీలాల్, వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

### రామంతాపూర్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



రామంతాపూర్‌లో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** రామంతాపూర్ ఇందిరానగర్‌లో బిజెవైఎం ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. భక్తి శ్రద్దలతో అయ్యప్ప పూజలు చేయడం అభినందనీయమన్నారు. అయ్యప్ప భక్తులు నియమ నిష్టలతో పూజలు చేసి శబరిమలకు తరలివెళ్లుతారని తెలిపారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తే అన్ని శుభాలు కలుగుతాయని తెలిపారు. అదే విధంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో నారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప పూజలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు వేముల తిరుపతయ్య,పి. శైలేందర్, అల్లాడి నిరంజన్ పాల్గొన్నారు. బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫైలు అందజేస్తున్న పిర్జాదిగూడ డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వరరావు, సాయినాథ్ గౌడ్,శ్యాంసుందర్రావు ,ప్రవీణ్ తదితరులు

### బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ బాధ్యతలు



**బోడుప్పల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త ;**
బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ బాధ్యతలు స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా పీర్జాదిగూడ సర్కిల్ బోడుప్పల్ సర్కిల్ లో విలీనం అవడముతో పీర్జాదిగూడ సర్కిల్ కు సంబందించిన అన్ని ఫైల్స్ డిప్యూటీ కమీషనర్ టి. వి. ఎస్. ఎన్. త్రిలేశ్వర్ రావు బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కి అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎ. ఎమ్. సి. ఇ. శ్యామ్ సుందర్ రావు, డి ఇ సాయినాథ్ గౌడ్, మేనేజర్ ప్రవీణ్ కుమార్, క్రాంతి, పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి కృషి చేయాలి

### : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చిత్రంలో చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్లు శారద రావు, హరిష్ తదితరులు

**మలక్ పేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్రజలు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముసారాంబాగ్ లో ఇషా మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులు సేవాభావంతో వైద్య సేవలు అందించాలని కోరారు. హైదరాబాద్ నగరం మధుమేహంలో మొదటి స్థానంలో ఉందన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని వివరించారు. మారుతున్న పరిస్థితిల దృష్ట్యా మనకు తెలియని వ్యాధులు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. వ్యాధులను నయం చేయడంలో ఆసుపత్రులు ఎనలేని వైద్య సేవలను అందిస్తున్నాయని తెలిపారు. ఆస్పత్రి చైర్మన్ పూర్ణచంద్రరావు, ఫౌండర్ డైరెక్టర్లు శారద రావు, హరీష్ ,డైరెక్టర్లు సతీష్, హర్షిత లు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య బృందంతో వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం ఆస్పత్రిలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, కొత్త కాపు రవీందర్ రెడ్డి, నాయకులు సనరెడ్డి సురేందర్ రెడ్డి, సుభాష్ చందర్ జీ, లింగాల హరి గౌడ్, బొక్క మధుసూదన్ రెడ్డి, చందు ప్రదీప్ కుమార్, కొంగర ప్రవీణ్, రవీందర్ రెడ్డి, జక్కా మోహన్, గౌరా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.